విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 02, ఆగస్టు 2025

మార్కెట్ యార్డ్ అభివృద్ధికి నిధులు మంజూరు

విశాలాంధ్ర-పాణ్యం : ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి సహకారంతో పాణ్యం మార్కెట్ యార్డ్ అభివృద్ధికి మొదటి విడతగా రూ.83 లక్షలు మంజూరు కావడం జరిగిందని మార్కెట్ యార్డ్ చైర్మన్ అంగజాల గీత యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో గల మార్కెట్ ఆఫీస్ నందు శుక్రవారం మార్కెట్ యార్డ్ చైర్మన్ అంగజాల గీత యాదవ్ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ అభివృద్ధిపై మార్కెట్ యార్డ్ డైరెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గీత యాదవ్ మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ యార్డులో కొత్తగా ఆఫీస్ బిల్డింగ్ నిర్మాణా నికి రూ.53 లక్షలు, యార్డులో త్రాగునీటి సౌకర్యానికి రూ.10లక్షలు, విద్యుత్ సౌకర్యాల పనులకు రూ.10 లక్షలు,యార్డులో రెండు గోడౌన్ల మైనర్ పనుల నిర్మాణానికి రూ.పది లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో మార్కెట్ యార్డ్‌ను అభివృద్ధి చేయకపోవడంతో రైతన్నలు చాలా అవస్థలు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు నాయుడు ముందు చూపుతో రాష్ట్రవ్యాప్తంగా మార్కెట్ యార్డ అభివృద్ధికి,రైతన్నల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ కోట్ల రూపాయలను వెచ్చిస్తూ మార్కెట్ యార్డ్‌లను ప్రగతి పథంలో నడిపించడం చాలా శుభసూచకన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ సెక్రటరీ రెహమాన్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి,డైరెక్టర్లు ఇప్ప సుధాకర్,నంద్యాల రవికుమార్,కుమార్ రెడ్డి, ప్రభాకర్,ప్రభావతమ్మ, ఉషా రాణి,ప్రసన్న,ఎద్దుల జయమ్మ, పద్మలీల, మార్కెట్ యార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

30 కుటుంబాలు దత్తత : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : రాష్ట్ర ప్రభుత్వం పేదల బతుకుల్లో వెలుగులు నింపేలా పీ4 విధానాన్ని అమలు చేస్తోం దని పీ4 స్ఫూర్తిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి పేదలు, ధనికుల మధ్య అంత రాలు తగ్గించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ నంద్యాల పట్టణంలోని 15వ వార్డు గోపాల్ నగర్‌లో అవ్వ తాతలకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో భాగంగా నంద్యాల పట్టణంలోని గోపాల్ నగర్ 15వ వార్డులో నివాసముంటున్న 75 సంవత్సరాల ఒంటరి మహిళకు కలెక్టర్ రూ.4 వేల పెన్షన్ అందజేస్తూ వారి ఇంటిని సందర్శించారు. తులసమ్మ కుటుంబ పేద పరిస్థితిని చూసి జిల్లా కలెక్టర్ చలించిపోయి ఆమె కుటుంబాన్ని దత్తత తీసుకుంటున్నట్లు తులసమ్మకు తెలిపారు. గతంలో చెంచుగూడెంలోని నెమలికుంటలో జిల్లా కలెక్టర్ 29 బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్నారు. పేదలకు సాయం చేయడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని, జిల్లాలోని మరింత మంది మార్గదర్శకులు నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకొని వారి ఉన్నతికి కృషి చేయాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

వచ్చేది తక్కువ.. పోయేది ఎక్కువ

విశాలాంధ్ర - వెలుగోడు : తెలుగు గంగ పథకంలో భాగమైన ఎన్టీఆర్ జలాశయంనకు ఇన్ ఫ్లో తక్కువ గా ఉండగా, అవుట్ ఫ్లో ఎక్కువగా ఉండటంతో రిజర్వాయర్ నీటిమట్టం క్రమేణా తగ్గుముఖం పడుతుంది. రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటి మట్టం 868.436 అడుగుల వద్ద 16.95 టిఎంసి లు ఉండగా, ప్రస్తుతం శుక్రవారం నాటికీ 864.22 అడుగుల వద్ద 14.78 టిఎంసి లు నీటిమట్టం కలదు. రిజర్వాయర్ కు బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ నుంచి లింక్ ఛానల్ ద్వారా రిజర్వాయర్ లోకి 14, 200 క్యూసెక్కులు వచ్చి చేరుతుంది. రిజర్వాయర్ నుంచి బయటకు 14, 580 క్యూసెక్కులు పంపిస్తున్నారు. రిజర్వాయర్ వన్ ఆర్ తూము నుంచి 60 క్యూసెక్కులు, వన్ ఎల్ తూము నుంచి 30 క్యూసెక్కులు, రిజర్వాయర్ హెడ్ రెగ్యులేటర్ గేట్ల ద్వారా మద్రాస్ కాల్వ కు 5200 క్యూసెక్కులు, వెలుగోడు, ఆత్మకూరు, నంద్యాల పట్టణాలకు త్రాగునీటి కొరకు 20 క్యూసెక్కులు , రిజర్వాయర్ స్పిల్ వే 5 గేట్ల నుంచి 9000 క్యూసెక్కులు గాలేరు వాగు లోకి విడుదల చేస్తున్నారు. సిద్దాపురం లిఫ్ట్ ఇరిగేషన్ కు 180 క్యూసెక్కులు , సిపేజీ తదితర కారణాల వల్ల 90 క్యూసెక్కులు వృధాగా పోతున్నట్లు తెలుగు గంగ ఎ. ఇ విజయకుమార్ రెడ్డి తెలిపారు. రిజర్వాయర్ కు భారీగా ఇన్ ఫ్లో వస్తున్నప్పుడే, రిజర్వాయర్ ను పూర్తి స్థాయిలో నింపుకుంటే రబీ సీజన్ కు కూడా రైతులకు సాగు నీరు విడుదల చేయవచ్చని రైతులు అభిప్రాయ పడుతున్నారు.

పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపిక

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పోలీస్ కానిస్టేబుల్ ఫలితాలలో మండలంలోని చింతలాయిపల్లి గ్రామానికి చెందిన అన్నెం హరినాథ్ రెడ్డి మంచి ప్రతిభ కనపరిచి కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. గ్రామానికి చెందిన అన్నెం శివారెడ్డి,శోభదేవి దంపతుల కుమారుడైన హరినాథ్ రెడ్డి పోలీస్ కానిస్టేబుల్ ఫలితాలలో జిల్లాస్థాయిలో 147 మార్కులు సాధించి 16వ ర్యాంకులో నిలిచాడు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 285 పోలీస్ కానిస్టేబుల్ పోస్టుల నియామకానికి నిర్వహించిన ఫలితాలలో హరినాథ్ రెడ్డి ప్రతిభ కనబరిచాడు. పట్టుదల, నిరంతర కృషి, లక్ష్యంతో చదివి పోలీస్ కానిస్టేబుల్‌గా హరినాథ్ ఎంపిక కావడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తండ్రి జ్ఞాపకార్థం అంధులకు పింఛన్లు

విశాలాంధ్ర - బనగానపల్లె : పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి తండ్రి కీ.శే. బీసీ గుర్రెడ్డి జ్ఞాపకార్థం అంధులకు పింఛన్లు పంపిణీ చేపట్టడం జరుగుతుంది. గడిచిన 16 సంవత్సరాల నుండి ప్రతినెల 1వ తేదీన అంధులకు బిసి రాజారెడ్డి సొంత నిధులతో పింఛన్లు పంపిణీ చేపట్టి అంధులకు మానసిక ధైర్యాన్ని కల్పిస్తున్నారు. గత 16 సంవత్సరాలుగా అంచలంచెలుగా పింఛన్లు పెంచుతూ రూ.500 నగదును 165 మంది అంధులకు ప్రతినెల అందజేయడం జరుగుతుంది. శుక్రవారం గురెడ్డ రెడ్డి కాలనీలో గల బిసి రాజారెడ్డి కార్యాలయంలో 160 మంది అంధులకు రూ.80 వేల నగదును బీసీ రాజారెడ్డి సొంత నిధులతో అందజేశారు. 100 శాతం అంధులుగా ఉన్నవారు, ఎవరైనా ఉంటే 9441761780 గల నెంబర్ను సంప్రదించాలని బీసీ రాజారెడ్డి ఆకాంక్షించారు.

నూతన పింఛన్లు 113 మంజూరు

విశాలాంధ్ర - వెలుగోడు : మండలంలో పింఛన్లు పొందుతున్న భర్త చనిపోతే భార్యకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా వితంతు పింఛన్లు మంజూరు చేసిందని ఎంపిడిఓ మధుసూదనరెడ్డి తెలిపారు. నూతనంగా మండలానికి 113 వితంతు పింఛన్లు మంజూరు కాగా వీటిని లబ్దిదారులకు పంపిణి చేస్తున్నట్లు చెప్పారు. శుక్రవారం మండలంలో మొత్తం 6,413 పింఛన్లు దారులకు రూ.2 కోట్ల 78లక్షల 78వేల 500లు నిధులు పింఛన్లకు పంపిణి చేస్తున్నారని ఎంపిడిఓ అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం సమన్వయకర్త అన్నారపు శేషి రెడ్డి, డాక్టర్ బి జాకీర్ హుస్సేన్, మండల అధ్యక్షులు అబ్దుల్ కలాం,టిడిపి టౌన్ ప్రెసిడెంట్ మోమిన్ రసూల్, క్లస్టర్ ఇంచార్జ్ ఖలీల్ ఖాన్ , అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

జలాశయాల వనరుల గణనపై శిక్షణ

విశాలాంధ్ర - పాములపాడు : 7వ చిన్న తరహా నీటి, రెండవ జలాశయ నీటి వనరుల గణనపై గ్రామ రెవెన్యూ అధికారులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహసీల్దార్ సుభద్రమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ ఉప-గణాంకాధికారి యం.నాగరాజు, పాములపాడు ఇన్-చార్జ్ ఏ.యస్.ఓ హనుమంతులు శిక్షణ ఇచ్చారు. శిక్షణానంతరం క్షేత్రస్థాయిలో పాములపాడు గ్రామంలో కొన్ని బావులను, బోర్లను గణన చేశారు. ఈ శిక్షణలో గ్రామ రెవెన్యూ అధికారులు శివన్న, శేషన్న,సామేలు,రాముడు, వెంకటేశ్వర్లు,షేక్ అబ్దుల్ హుసేన్, తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర ఆళ్లగడ్డ : పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని

ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామంలో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. లబ్దిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్ అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్క హామీను నెరవేరుస్తున్నారని, మహిళలకు ఉచిత బస్సు ఆగస్టు 15 నుంచి ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అబ్జర్వర్ పవన్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్ హుస్సేన్ భాష, జాఫర్ రెడ్డి, కుందూరు హర్షవర్ధన్ రెడ్డి, చింతకుంట రామశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి నారా లోకేష్‌ను కలిసిన శ్రీశైలం ఎమ్మెల్యే ..

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: రాష్ట్ర విద్యా, ఐటీ, హెచ్ఆర్‌డి, ఆర్‌టీజి శాఖల మంత్రి వర్యులు నారా లోకేష్ ని అమరావతి ఉండవల్లిలోని వారి స్వగృహం నందు శుక్రవారం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా శ్రీశైలం మండలంలో శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ బిసి హాస్టల్, పాలిటెక్నిక్, ఐ.టి.ఐ కళాశాలల నందు హాస్టల్ వసతి, భోజన శాల, తరగతి గదుల మరమ్మత్తులు, మౌలిక వసతుల కల్పన, అంతర్గత రహదారుల నిర్మాణం, త్రాగునీటి సదుపాయం ఏర్పాటుకై వినతి పత్రం అందించారు. శ్రీశైలం నియోజవర్గంలో యువ గళం పాదయాత్ర సందర్భంగా లోకేష్ ఆనాడు ఇచ్చిన హామీ ప్రతి చెంచు కుటుంబానికి ఇళ్లు నిర్మించి అందించే అంశంపై కూడా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ అంశాలపై మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించారు. ఎమ్మెల్యే వెంట నియోజకవర్గ టిడిపి నాయకులు యుగంధర్ రెడ్డి ఉన్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధికి రాజీలేని పోరాటాలు

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి రంగనాయుడు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : జిల్లా సమగ్రాభివృద్ధికి సీపీఐ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు చేస్తామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి రంగనాయుడులు పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్, నంద్యాల పట్టణ కార్యదర్శి ప్రసాద్‌లతో కలసి వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు, రంగనాయుడులు మాట్లాడుతూ జూలై 30, 31 తేదీల్లో డోన్లో జరిగిన మహాసభల్లో పలు తీర్మానాలు చేశామని వారు వివరించారు. ఈ సందర్భంగా నూతనంగా జిల్లా కార్యదర్శిగా రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబాఫకృద్దీన్‌లతో పాటు 11 మందితో కార్యవర్గాన్ని, 30 మందితో జిల్లా సమితిని ఏర్పాటు చేసినట్లు వివరించారు. నంద్యాల జిల్లా వ్యవసాయ ఆధారిత జిల్లా అని నంద్యాలలో వ్యవసాయ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే శ్రీశైలం రిజర్వాయర్ ముంపుకు గురైన వారికి 98 జీవో ప్రకారం ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే జిల్లా సమావేశాల్లో తీర్మానించిన తీర్మానాలను వారు వివరించారు. సిద్దేశ్వర అలుగునిర్మాణం చేపట్టి తీగల వంతెనకి బదులు బ్రిడ్జి బ్యారేజ్ నిర్మించి రాయలసీమ ప్రాజెక్టులకు నికర జలాలు కేటాయించాలని, పోతిరెడ్డిపాడు నుండి గోరుకల్లు రిజర్వాయర్ వరకు ఎస్సార్ బీసీ వెంట స్లీవ్స్ ఏర్పాటు చేసి నంద్యాల జిల్లా రైతాంగానికి సాగునీరు అందించాలని, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ కారిడార్‌లో స్థానిక యువతకు ఉపాధి 80శాతం ఉపాధి, ఉద్యోగం కల్పించాలని, జిల్లాలో ప్రతి పేదవాడికి పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీల భాగంగా ఇంటి స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.ఐదు లక్షలు ఇవ్వాలని, అలగనూరు రిజర్వాయర్ మరమ్మత్తులకు నిధులు విడుదల చేసి మరమ్మత్తులు చేసి నందికొట్కూరు ప్రాంతానికి సాగునీరు, తాగునీరు అందించాలని, మల్యాల హంద్రీ నివా, సుజల స్రవంతి ద్వారా నందికొట్కూరు, డోన్ ప్రాంతాల్లో ఉన్న అన్ని చెరువులు నీళ్ల నింపాలని, బనగానపల్లి నియోజకవర్గం కొలిమిగుండ్ల రాంకో సిమెంట్ ఫ్యాక్టరీలో భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి వారి కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, డోన్‌లో మైనింగ్ కళాశాల, హార్టికల్చర్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని, తెలుగు గంగ మెయిన్ కెనాల కింద రుద్రవరం, ఆళ్లగడ్డ మండలంలో 90వేల ఎకరాలకు సబ్ కెనల్ లైనింగ్ పంట కాలువలో ఏర్పాటు చేయాలని, ఆత్మకూరు మండల సిద్దాపురం చెరువు నుండి కాలువల ద్వారా సాగునీరు అందించి, పంటల కాలువలు ఏర్పాటు చేయాలని, నంద్యాల ప్రాంతంలో కుందూ నది పరివాహక ప్రాంతంలో వరదకట్ట నిర్మాణం చేపట్టాలని, నందమూరి నగర్ ఓవర్ బ్రిడ్జి పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని, కరోనా సందర్భంగా రద్దయిన ప్యాసింజర్ రైళ్లను పునర్దించాలని, ఎక్స్ప్రెస్ రైళ్లను బేతంచెర్ల, పాణ్యం చోట్ల ఆపాలని, కర్నూలు నుండి డోన్ మీదుగా విజయవాడ, విశాఖపట్నం వరకు ఎక్స్ప్రెస్ రైలు నడపాలని, మహిళలకు రక్షణ కల్పించే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాలను ఏర్పాటు చేయాలని, నంద్యాల పట్టణంలో మహిళలకు స్వయం ఉపాధికి టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేసి సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ శిక్షణ కల్పించాలని, పాములపాడు మండలం బానకచెర్ల భానుముక్కల గుండాలనట్టు గ్రామ ప్రజలకు ఇల్లపట్టాలు ఇవ్వాలని, మహానంది మండలం అబ్బీపురం గ్రామ గిరిజన కాలనీకి ఐటీడీఏలో చేర్పించి మౌలిక వసతులు కల్పించాలని, ప్యాపిలి మండలంలో అగ్నిమాపకేంద్రం ఏర్పాటు చేయాలని, నందికొట్కూరు ప్రాంతంలో 30 పడకల హాస్పిటల్‌ను 100 పడకల హాస్పిటల్‌గా అభివృద్ధి చేయాలని తీర్మానించినట్లు వారు వివరించారు.

భార్గవ్ యన్నా ఎన్నిక పట్ల హర్షం

నిరంతరం ప్రజా పోరాటాలతో ప్రజలతో మమేకమవుతున్న బేతంచెర్ల పట్టణానికి చెందిన యువ న్యాయవాది భార్గవ్ యన్నాను నంద్యాల జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎన్నిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నంద్యాల జిల్లా రెండవ మహాసభలు జూలై 30, 31న డోన్ పట్టణంలో జరిగిన మహాసభలలో భార్గవ్ యన్నాను జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు బేతంచెర్ల మండల సీపీఐ సహాయ కార్యదర్శులు తాలూకా. తిరుమలేష్, డి.దస్తగిరి, పట్టణ కార్యదర్శి నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ మండల నాయకులు ప్రదీప్, భాస్కర్, శ్రీకర్, మధు, ఎల్లకృష్ణ,ఫారుక్, ఖాదిర్ లు హర్షం వ్యక్తం చేశారు.

జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎం.రమేష్ బాబు

సిపిఐ 2వ మహాసభల్లో నంద్యాల జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎం.రమేష్ బాబును ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎం రమేష్ బాబు మాట్లాడుతూ నాపై నమ్మకం నుంచి మరింత ముందుకు ఉద్యమాలు తీసుకెళ్లేందుకు నాకు జిల్లా సిపిఐ కార్యవర్గంలో అవకాశం కల్పించిన రాష్ట్ర జిల్లా నాయకత్వానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.నిత్యం ప్రజల్లో మమేకమై భవిష్యత్తులో ప్రజల పక్షాన మరిన్ని పోరాటాలు నిర్వహిస్తానని ఆయన అన్నారు.

నాగరాముడు ఎన్నిక ..

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : డోన్ పట్టణంలో రెండు రోజులపాటు జరిగిన సిపిఐ జిల్లా రెండవ మహాసభల్లో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులుగా నాగరాముడిని ఎన్నుకోవడం జరిగింది. గత 20 సంవత్సరాలుగా విద్యార్థి, యువజన రంగాల్లో పనిచేసే ఏఐఎస్ఎఫ్ లో పనిచేస్తున్న నేపథ్యంలో నంద్యాల నుండి ప్రాతినిధ్యం వహిస్తూ విద్యార్థుల సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ ఏఐఎస్ఎఫ్‌గా ముందుండి పోరాటాలు కొనసాగించి తదనంతరం అఖిల భారతీయ యువజన సమైక్య, నంద్యాల పట్టణ కార్యదర్శిగా, జిల్లా అధ్యక్షులుగా, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికయి తదనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుగా నాగరాముని ఎన్నుకోవడం జరిగింది. ఈ బాధ్యతను అప్పగించిన సిపిఐ జిల్లా, రాష్ట్ర నాయకులకు నాగరాముడు ధన్యవాదములు తెలిపారు.

అన్నదమ్ములిద్దరూ అయ్యారు పోలీసులు

విశాలాంధ్ర-అవుకు: నిన్న వెలువడిన కానిస్టేబుల్ ఉద్యోగ ఫలితాల్లో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములకు పోలీసు ఉద్యోగం వరించింది.మండలంలోని కొండమనాయుని పల్లి గ్రామానికి చెందిన కోనేటి కొండన్న అనే దినసరి కూలీకి ముగ్గురు కుమారులు. వారిలో ఇద్దరికీ సురేంద్ర,సుమన్ అనే గిరిజన యువకులు పీజీ వరకు చదువుకొని ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించాలనే పట్టుదలతో కాకినాడలో శిక్షణ పొంది పోలీస్ కావాలన్నా పట్టుదలతో పోలీసు ఉద్యోగాన్ని సంపాదించి ఆదర్శంగా నిలిచారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఇద్దరి కుమారుల కళ నెరవేరడంతో తల్లిదండ్రుల సంతోషానికి అవధుల్లేవు.ఇదే గ్రామానికి చెందిన మరో గిరిజన యువకుడు మునీంద్ర నాయక్ కూడా పోలీస్ ఉద్యోగాన్ని సంపాదించారు.అలాగే మండలంలోని ఉప్పలపాడుకు చెందిన చాకలి కరుణాకర్,ప్రతాప్, మెట్టుపల్లె,చర్లోపల్లి,గుండ్ల సింగవరం గ్రామాల్లో ఒక్కొక్కరికి ఉద్యోగం వచ్చినట్లు తెలుస్తోంది.

అమ్మవారి ఆలయ అభివృద్ధికి విరాళం

విశాలాంధ - బనగానపల్లె: మండల పరిధిలోని నందవరం గ్రామంలో వెలిసిన చౌడేశ్వరి అమ్మవారి ఆలయం నందు కర్నూల్ పట్టణానికి చెందిన తలారి లక్ష్మీ నారాయణ ధర్మపత్ని రమాదేవి వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు రూ.25వేలు చందాను డెవలప్ మెంట్ కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి సమక్షంలో ఆలయ అర్చకులకు అందచేశారు.

లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం : ఫరూక్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల మండలం అయ్యలూరు గ్రామంలో

గ్రామ టిడిపి ఇంచార్జి, మాజీ సర్పంచ్ త్రిలింగేశ్వరరెడ్డి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు స్వయంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రాష్ట్ర పార్టీ పరిశీలకులు, రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడులు పింఛన్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్, రాష్ట్ర పార్టీ పరిశీలకులు, రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు మాట్లాడుతూ పింఛన్ పంపిణీ చేసినప్పుడు లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపించిందన్నారు. కె. ప్రతాప్ రెడ్డి, శ్రీలం రాయపురెడ్డి, హుస్సేన్ వలి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులకు దాతల సహకారం ఎంతో అవసరం

విశాలాంధ్ర - నందికొట్కూరు : విద్య వ్యాపారంగా మారిన ఈ రోజుల్లో నూటికి 95 శాతం నిరుపేద విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్నారని, అలాంటి విద్యార్థులకు దాతల సహకారం ఎంతో అవసరమని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని బైరెడ్డి రాజశేఖరరెడ్డి నగర్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చెంచు రెడ్డి జ్ఞాపకార్థంగా విద్యార్థులకు ఏర్పాటు చేసిన భోజనశాలను మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి స్థానిక కౌన్సిలర్ చాంద్ బాషాతో కలసి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బడిలోని విద్యార్థులకు బైరెడ్డి స్వయనా భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పురపాలక సంఘం చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి దాతలు ప్రభాకర్ రెడ్డి, టిడిపి నాయకులు కట్టుబడి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు మానవ మనుగడకు దోహదం

విశాలాంధ్ర - శిరివెళ్ల: మండల పరిధిలోని యర్రగుంట్ల గ్రామ సమీపంలో గల గంగుల తిమ్మారెడ్డి మెమోరియల్ గవర్నమెంట్ జూనియర్ కళాశాల ఆవరణంలో శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నేడు నాటిన మొక్కలు ఎండిపోకుండా పెంచి పోషిస్తే వృక్షాలుగా మారి మానవ మనుగడకు స్వచ్ఛమైన ఆక్సిజన్ అందిస్తూ ఎంతగానో దోహదపడతాయని ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది కలిసి దాదాపు 50 మొక్కలను నాతారు. లెక్చరర్లు అంజయ్య చౌదరి, బాలచంద్రుడు, గోవింద స్వామి, బాలరాజు,చంద్రశేఖర్ రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంఈఓల నియామకాలపై ఉపాధ్యాయుల నిరసన

విశాలాంధ్ర - చాగలమర్రి : ఎంఈఓ పోస్టులను ప్రభుత్వ యాజమాన్య స్కూల్ అసిస్టెంట్లతో భర్తీ చేయడం పై నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు.మండల పరిషత్,జిల్లా పరిషత్ ఇతర యాజమాన్యాల ఉపాధ్యాయులను ఉపేక్షించడంపై నిరసనగా పిఆర్టియు మండల అధ్యక్షుడు డి.మౌలాలి ఆధ్వర్యంలో మండలంలోని మద్దూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో ఏకీకృత సర్వీసు రూల్స్ యొక్క అవశ్యకతను ఉపాధ్యాయులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు హరినాథ్ రెడ్డి, రవి శంకర్ రెడ్డి,షరీఫ్,సురేష్ బాబు, రాజ్ కుమార్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహబూబ్ బాషా పాల్గొన్నారు.

ఏపీ ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్ : ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం 3వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం నంద్యాల సిపిఐ కార్యాలయం నందు ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ఏఐటియుసి పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేదవతి హాజరయ్యారు. ఈ సమావేశానంతరం మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు, ఆశా యూనియన్ నాయకులు, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షురాలు సుశీలమ్మ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎరుకుల కులస్తులకు అండగా నిలుస్తాం



విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: ఏకలవ్య ప్రగతి ఐక్య వేదిక గ్రూప్ నిరుపేదలైన ఎరుకల వాళ్ళకు అండగా ఉంటుందని వ్యవస్థాపకురాలు శైలజ చెప్పారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ మహానందిలో ఎరుకల కులానికి చెందిన శ్రావణి తల్లిదండ్రులు నిరుపేద కుటుంబానికి చెందినవారు బుట్టలు అల్లుకొని జీవనం సాగిస్తున్నారు. రెక్కాడితే డొక్కాడని కుటుంబం ఎన్ని కష్టాలు ఉన్నా అమ్మాయిని బాగా చదివించాలని అనుకున్నారు. కాని అనుకోకుండా జరిగిన ప్రమాదంలో శ్రావణి తల్లికి కాలు విరిగింది. శైలజ సమస్యను తెలుసుకొని ఆ అమ్మాయి చదువు ఆర్థిక సమస్యతో మధ్యలో ఆగిపోకూడదని గ్రూప్లో పెట్టి సహాయం చెయ్యమని కోరగా పెద్ద మనసుగల గ్రూప్ సభ్యులు కొంత డబ్బు సహాయం చేయగా ఆ డబ్బులు సమకూర్చుకొని ఈటీఎఫ్ స్టేట్ ప్రెసిడెంట్ నల్లబోతుల కొండయ్యతో చర్చించి ప్రొద్దుటూరు నర్సింగ్ కాలేజ్ దగ్గరకు వెళ్లి కాలేజీ యాజమాన్యం వారితో ఆ అమ్మాయి పరిస్థితి వివరించగా వారు పెద్ద మనసుతో ఆ అమ్మాయికి ఫ్రీగా సీటు ఇవ్వడం జరిగింది. నర్సింగ్ అయిపోయే వరకు ఆ అమ్మాయికి చదువుకు, ఇతర సదుపాయాలకు కావలసిన డబ్బును ఏకలవ్య ప్రగతి ఐక్య వేదిక గ్రూప్ సభ్యులు వెలుగు నాగార్జున, ఈటీఎఫ్ స్టేట్ ప్రెసిడెంట్ నల్లబోతుల కొండయ్య, ప్రగతి ఐక్య వేదిక గ్రూప్ తరుపు నుండి ఏర్పాటు చేయుటకు ముందుకు రావడం జరిగింది.

నిరుపేదలకు వరం ఎన్టీఆర్ భరోసా

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : నిరుపేదలకు వరం ఎన్టీఆర్ భరోసా పింఛన్ అని టిడిపి యువ నాయకుడు గడ్డం అమర్నాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలలోని సంతపేట వీధిలో నూతనంగా మంజూరైన పింఛన్లను గడ్డం అమర్నాథ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులకు వితంతువులకు చేయూతనిచ్చి ఆదుకోవాలని తలంపుతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి నెల ఒకటవ తేదీన క్రమం తప్పకుండా రూ.4వేలు లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 02, ఆగస్టు 2025

జర్నలిస్టులకు కొత్త అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి

- ఇళ్ళస్థలాలు కూడా వెంటనే ఇవ్వాలి
- ఈ నెల 5న జర్నలిస్టుల డిమాండ్స్ డే
- జయప్రదానికి ఏపీయూడబ్ల్యూజే పిలుపు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినా అర్హులైన జర్నలిస్టులకు నేటికి కొత్త అక్రిడేషన్లు ఇవ్వలేదని, మూడు నెలలకు ఒక్క సారి పొడిగిస్తూ వస్తూనే ఉందని, ఈ సారి పొడిగించకుండా కొత్త అక్రిడేషన్లు ఇవ్వాలని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోరంట్ల కొండప్ప, జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎన్వీ సుబ్బయ్య, జిల్లా సలహాదారులు వైవీ క్రిష్ణారెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇ.ఎన్.రాజు, కె.శ్రీనివాస్ గౌడ్, ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కె.నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర సమితి సభ్యులు మధుసుధన్ గౌడ్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సుంకన్న, కోశాధికారి అంజి, జిల్లా ఉపాధ్యక్షుడు దస్తగిరి, జిల్లా సహాయ కార్యదర్శులు అవినాష్, వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మధు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పని చేస్తుందని ఆశించామున్నారు. ఆశించిన స్థాయిలో లేదన్నారు. ముఖ్యంగా కొత్త అక్రిడేషన్లు ఇవ్వడంలో వాయిదాల మీద వాయిదాలు వేస్తూ పోతుందన్నారు. గత ప్రభుత్వ విధానాల వల్ల ఎంతో మంది అర్హులైన జర్నలిస్టులు అక్రిడేషన్ సౌకర్యం కోల్పోయారని, ఈ ప్రభుత్వం రాకతో అందరికీ కొత్త అక్రిడేషన్లు వస్తాయని ఆశించారన్నారు. ఏడాది పూర్తి అయినా కొత్త అక్రిడేషన్లు ఇవ్వకుండా పొడిగిస్తూ వస్తోందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంకా పొడిగించకుండా కొత్త అక్రిడేషన్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ పథకాన్ని తిరిగి పునరుద్ధరించాలని, యాంటీ అటాక్ కమిటీలు వెంటనే వేయాలని కోరారు. అలాగే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందని ద్రాక్షగా మారాయన్నారు. గతంలోని ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇస్తామని జీవోలు విడుదల చేయడం, తీరా ఎన్నికల కోడ్ రావడంతో ఇళ్ల స్థలాల అంశం మరుగున పడుతూ వస్తోందన్నారు. దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న జర్నలిస్టుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఆగస్టు 5న జర్నలిస్టు డిమాండ్స్ డే నిర్వహించాలని రాష్ట్ర కమిటీ ఆదేశించిందన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

టమోటా ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణ పనులు

యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

విశాలాంధ్ర - పత్తికొండ: టమోటా ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణ పనులను నవంబర్ నెల చివరికల్లా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు మండలంలోని కనక దిన్నె దగ్గర జరుగుతున్న టమోటా ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణ పనులను, పందికోన రిజర్వాయర్‌ను, పత్తికొండలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టమోటా ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణ పనులను నవంబర్‌లోపు పూర్తిచేసి రైతులకు అందు బాటులోకి తీసుకురావాలన్నారు. టమోటా ప్రాసెసింగ్ యూనిట్ వద్దకు వెళ్లేందుకు ఉపాధి హామీ నిధుల ద్వారా సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని ఆర్డీవోను ఆదేశించారు. పందికోన రిజర్వాయర్‌కు సంబంధించి పెండింగ్ పనులను పూర్తి చేసినట్లయితే అదనంగా 40 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. రిజర్వాయర్ ద్వారా ఇప్పటికే 68 చెరువులకు నీళ్ల నింపామని, ఈ ఏడాది మిగిలిన చెరువులకు నీళ్ల నింపి తాగునీటి సమస్య లేకుండా చేస్తామన్నారు. జిల్లాలో హెచ్ ఎన్ ఎస్ ఎస్ వెడల్పు వలను పూర్తి చేశామని గతంలో 2100 క్యూసెక్కుల నీటి సామర్థ్యం ఉన్న కాలువను 3500 క్యూసెక్కుల నీటి సామర్థ్యం పెంచేలా వెడల్పు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో నిలిచిపోయిన ఆర్డీఎస్, వేదావతి ప్రాజెక్టుల పనులను కొనసాగించాలని ప్రభుత్వం జీవో జారీ చేసిందని తెలిపారు. పత్తికొండ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో వైద్యులు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ భరత్ నాయక్, హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఎస్ ఈ పాండురంగయ్య, ఈఈ గుణకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ప్రసాద్ రావు, తహసిల్దార్, హుస్సేన్ సాహెబ్, ఎంపీడీవో కవిత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు రూరల్: ప్రతి వాహనానికి తప్పనిసరిగా వాహనదారుడు లైసెన్సు కలిగి ఉండాలని ఆదోని ఎంవీఐ ఇన్‌స్పెక్టర్ కె.శిశిరదీప్తి అన్నారు. పట్టణంలోని స్థానిక పోలీస్‌స్టేషన్ నందు పట్టుబడిన వాహనాలకు వాటికి సంభందించిన అన్ని పత్రాలను, వాహనాల కండిషన్‌ను పరిశీలించి జరిమానా విధించారు. కె.శిశిరదీప్తి మీడియాతో మాట్లాడుతూ చాలా మంది లైసెన్సు లేకుండా వాహనాలు నడుపుతున్నారని, లైసెన్సు లేకపోతే రూ.5వేలు, ద్విచక్ర వాహనానికి లైసెన్సు లేకున్నా రూ.5 వేల జరిమానా ఉంటుందన్నారు.

ప్రతి పేదోడికి ఇంటి స్థలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: అర్హత కలిగి దరఖాస్తు చేసుకున్న ప్రతి పేదవాడికి గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని సీపీఐ పట్టణ కార్యదర్శ జి.రంగన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి రాజీవ్‌లు కోరారు. సీపీఐ కార్యాలయంలో శుక్రవారం జిల్లా మహాసభల గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 9, 10, 11 తేదీల్లో కర్నూలులో జరిగే పార్టీ 24వ జిల్లా మహాసభలకు పెద్ద ఎత్తున తరలి రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు బజారి, దాదావలి, కేసీ జబ్బర్, తిమ్మ గురుడు, విజయేంద్ర, నరసింహారెడ్డి, ఖాజా, మల్లికార్జున గౌడ్, నరసింహులు, ఇస్మాయిల్, నాగేంద్ర, రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ 24వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - చిప్పగిరి: ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీపీఐ 24వ మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఏఐటీయూసీ కార్యాలయం నందు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య హాజరై, మాట్లాడారు. ఈ నెల 9, 10, 11వ తేదీల్లో కర్నూలు నగరంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతు న్నాయన్నారు. అనంతరం చిప్పగిరి మండల నూతన కమిటీని ఏకగ్రీవం గాఎన్నుకోవడం జరిగింది. సీపీఐ మండల కార్యదర్శిగా వి.రంగన్న, సహాయ కార్యదర్శిగా వెంకన్నతో పాటు తొమ్మిది మంది కమిటీ సభ్యు లను ఎన్నుకున్నారు. బీకేఎంయూ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.భూపేష్, ఆలూరు మండల కార్యదర్శి రామాంజనేయులు, మాజీ కార్యదర్శి చెరువు రాముడు, సంగయ్య, సత్తార్, రాము, తిమ్మాపురం శివప్ప, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

ఆలూరులో..

ఆస్పరిలో..

నందవరంలో..

సీపీఐ నాయకులు గోవిందు మృతి పార్టీకి తీరనిలోటు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : సీపీఐ నాయకులు మాజీ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పి.గోవిందు (55) శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందాడు.గోవిందు గత కొన్ని నుండి అనారోగ్యంతో ఉన్నారు. గురువారం నగరంలోని ఒక ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స కోసం చేర్పించారు. కోలుకోలేక శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందాడు. గోవిందు గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రదాన కార్యదర్శిగా, సీపీఐ నగర కార్యదర్శిగా పని చేశారు. గోవిందుకు బార్య దుర్గాతోపాటు ఇరువురు కుమారులు ఉన్నారు. గోవిందు మృతి విషయం తెలుసుకున్న సీపీఐ నాయకులు హుటాహుటిన గోవిందు స్వగృహంకు చేరుకుని ఆయన మృత దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు తన సంతాపం, సానుభూతిని తెలిపారు. గోవిందు మృతి పార్టీకి తీరనిలోటు ఏపీగిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, ఏఐవైఎఫ్ నాయకులుగా, సీపీఐ నగర కార్యదర్శిగా గోవిందు గిరిజన, ఆదివాసీయుల హక్కుల కోసం పోరాటం చేశారని, గోవిందు మృతి పార్టీకి తీరనిలోటని సీపీఐ నాయకులు కొనియాడారు. గోవిందు మృతి విషయం తెలుసుకున్న సీపీఐ, ప్రజా సంఘాల నాయకులు పెద్దఎత్తున చేరుకుని ఆయన మృత దేహంపై అరుణపతాకాన్ని కప్పి, పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని, సంతాపం తెలియచేశారు. నివాళులు అర్పించిన వారిలో సీపీఐ సీనియర్ నాయకులు కె.జగన్నాథం, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప, నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి, ఏఐటీయూసీ నగర అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్, చంద్రశేఖర్, సీపీఐ నగర సహాయ కార్యదర్శులు సి.మహేష్, డి.శ్రీనివాసులు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు కుమార్, ఈశ్వర్, అన్వర్‌బాష, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, ఏఐటీయూసీ నాయకులు రాము, క్రిష్ణారెడ్డి, గణేష్, నాగరాజు, క్రిష్ణారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, సీపీఐ ఓర్వకల్లు మండల కార్యదర్శి రమేష్, ఏపీ గిరిజన సమాఖ్య నంద్యాలజిల్లా కార్యదర్శి మోటా రాముడు తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

గోవిందు మృతికి నివాళులు : గిరిజన సమాఖ్య మాజీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి గోవిందు బాధాకరమని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు, ఎన్.లెనిన్‌బాబు, సీపీఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రాధాకృష్ణ, గిరిజన సమాఖ్య నంద్యాలజిల్లా కార్యదర్శి మోటా రాముడులు అన్నారు. గోవిందు స్వగృహం చేరుకుని ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని, సంతాపం తెలిచచేశారు.

శ్రావణ మాసం సేల్ అంటూ సైబర్ నేరాలు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : శ్రావణ మాసం సేల్ పేరుతో సైబర్ నేరగాళ్ల మోసాలకు పాల్పడుతున్నారని, జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శుక్రవారం తెలిపారు. ఆకర్షణీయమైన ఆఫర్లు, డిస్కౌంట్ల పేరుతో వచ్చే సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ఉండాలంటే, తెలియని లింక్‌లను క్లిక్ చేయకూడదని, అనుమానాస్పద కాల్స్, మెసేజ్‌లను పట్టించుకోకూడదని సూచించారు. శ్రావణ మాసం సేల్ అంటూ సైబర్ నేరగాళు ఆకర్షణీయమైన ఆఫర్లతో మోసాలకు పాల్పడే అవకాశం ఉందని, ప్రజలు కొన్ని జాగ్రత్తలు పాటించడం ద్వారా సైబర్ నేరాల బారిన పడకుండా ఉండవచ్చున్నారు. అపరిచిత లింక్‌లను క్లిక్ చేయవద్దన్నారు. శ్రావణ మాసంలో వచ్చే ప్రత్యేక ఆఫర్లు, డిస్కౌంట్ల పేరుతో వచ్చే అపరిచిత లింక్‌లను క్లిక్ చేయకూడదని, ఇలాంటి లింక్‌ల ద్వారా మీ వ్యక్తిగత సమాచారం తస్కరించే అవకాశం ఉందన్నారు.

గోవిందు మృతికి సీపీఐ జిల్లా సమితి సంతాపం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : మాజీ సీపీఐ నగర కార్యదర్శి గోవింద్ అనారోగ్య రీత్యా మృతి చెందడం బాధాకరమని ఆయన మృతికి సీపీఐ జిల్లా సమితి తరుపున ప్రగాఢ సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య ఓ పత్రికా ప్రకటనలో శుక్రవారం తెలిపారు. గోవిందు గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి, కర్నూలు నగర పార్టీ కార్యదర్శి పని చేశారని, అణగారిన వర్గాల ప్రజల కోసం జరిగిన అనేక పోరాటాల్లో పాల్గొన్నాడని ఆయన మృతి పార్టీ ప్రజా సంఘాలకు తీరని లోటంటూ ఆయన చేసిన పోరాటాలను కొనియాడారు.

స్వచ్ఛ నగరాన్ని సాదిద్దాం : కమిషనర్ పి.విశ్వనాథ్

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగర ప్రజల సహకారంతో స్వచ్ఛ నగరాన్ని సాధిస్తామని కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. శుక్రవారం ఆయన యుకాన్ ప్లాజా వద్ద తొలి నిర్మాణపు వ్యర్థాల సేకరణను ప్రారంభించారు. అదేవిధంగా రాజ్‌విహార్ సమీపంలోని హంద్రీ ఒడ్డున ఎల్లమ్మ గుడి నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు నిర్మాణం ఉన్న బండ్ రహదారిని నగరపాలక, జవనరుల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో నిర్మాణ రంగ వ్యర్థాలను ఎక్కడబడితే అక్కడ పారేయడం కారణంగా పలు ప్రాంతాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని, దీన్ని దృష్టిలో ఉంచుకుని శుక్రవారం నుండి నూతన విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. నగర పరిధిలో ఎక్కడైనా నిర్మాణ రంగ వ్యర్థాలుంటే యజమానులు 91-9100030250 లేదా 08518-221847 నెంబర్‌లకు కాల్ చేసి తెలియజేయాలన్నారు. ప్రత్యేక సిబ్బంది వచ్చి వాటిని సేకరిస్తారని పేర్కొన్నారు. ట్రాక్టర్‌కి రూ.500, టిప్పర్‌కి రూ.వెయ్యి చొప్పున రవాణా చార్జీలను చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. వ్యర్థాలను జొహరపురం సీ, డీ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్‌కు తరలించి, పునర్వినియోగం ద్వారా ఇటుకలను తయారు చేయడం జరిగిందన్నారు. ఈ విధానానికి నగర ప్రజలు సహకరించాలని, సీ, డీ వేస్ట్‌ను నగరపాలక వాహనాలకే అప్పగించాలని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, డీఈఈ క్రిష్ణలత తదితరులు పాల్గొన్నారు.

మూడు పెళ్ళిళ్ళతో మునిగి తేలుతున్న అధికారి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఒకరికి తెలియకుండా మరొక పెళ్ళి చేసుకుని తమకు అన్యాయం చేశాడని అతని మొదటి, రెండో భార్య రాధాలక్ష్మీ, పద్మావతిలు కలిసి శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ఉన్న గాంధీ విగ్రహం వద్ద ఆందోళనకు దిగారు. పత్తికొండ విద్యుత్‌శాఖ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కరణం మధుబాస్కర్ లీలలు వెలుగులోకి వచ్చాయి. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ 1993లో మొదట రాధాలక్ష్మీ అనే మహిళలను వివాహం చేసుకున్నారు. వారికి ఒక కుమార్తె సంతానం. అనంతరం 2002లో పద్మావతి అనే మరో మహిళను ప్రేమ వివాహం చేసుకున్నట్లు తెలిపారు. వారికి సంతానం లేకపోవడంతో ఒక బాలున్ని దత్తత తీసుకుని పెంచుకుంటున్నారు. ఇటీవలన భాస్కర్ రావు నందికొట్కూరులో తమ శాఖలోనే విధులు నిర్వహిస్తున్న మరో మహిళను వివాహం చేసుకున్నట్లు వారు తెలిపారు. తమకు తెలియకుండా మరో వివాహం చేసుకుని, తమను మోసం చేసిన భర్త భాస్కర్‌పై చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు.

పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో మెరిసిన రైతు బిడ్డలు

విశాలాంధ్ర - నందవరం : పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో రైతు బిడ్డలు ఉద్యో గాలు సాధించారు. నందవరంలో ఏపీఎస్పీ సెలక్షన్‌లకు బోయ రాంబాబు, జట్ల అనిల్, సివిల్‌లో ఫయాజ్, కనకవీడు గ్రామంలో బోయ దస్తగిరి, కుమ్మరి శ్రీకాంత్, బోయ ఆనంద్ కానిస్టేబుల్ పోస్టులకు ఎంపిక య్యారు. పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన యువకులందరూ రైతు కుటుంబాలకు చెందిన వారు కావడంతో గ్రామాల్లో తోటి యువకులు శుభాకాంక్షలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగం సాధించిన యువకులు తల్లిదండ్రులకు, ఊరికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: జిల్లాలోని అన్నీ ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల ఉపాధ్యాయుల నుండి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుకు దరఖాస్తులను ఆహ్వాని డీఈవో ఎస్.సామ్యేల్ పాల్ తెలిపారు. జిల్లా పరిషత్ మండల పరిషత్ మున్సిపాలిటీ, ఎయిడెడ్ స్కూల్, ఏపీఎంఎస్, ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్, ఏపీటీడబ్ల్యూఆర్ఐ, ఎస్ఏపీఆర్ఈఐఎస్, కేజీబీవీ అండ్ డైట్స్ పదేళ్ల రెగ్యులర్ సర్వీస్ కలిగిన ఉపాధ్యాయులు ఈ అవార్డుకు అర్హులన్నారు. ఉపాధ్యాయుల మీద ఎలాంటి నేరారోపణలు, అభియోగాలు లేని వారు, ఎలాంటి సివిల్, క్రిమినల్ కేసులు లేవని ధృవీకరణ పత్రములను సరిగా జతచేయవలెను. గతములో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు పొందని వారు మాత్రమే అర్హులు. జిల్లాలోని అన్ని యాజమాన్యాల్లో పనిచేసే ఉపాధ్యాయులు నిర్ణీత నమూనాలో దరఖాస్తులను సంబంధిత ఉప విద్యాశాఖాధికారి కార్యాలయానికి ఈ నెల 8వ తేదీలోగా సమర్పించాలని డీఈవో తెలిపారు.

స్మార్ట్ మీటర్ల బిగింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర -దేవనకొండ: పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గించాలని, వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్ల బిగింపు నిర్ణయాన్ని ఉప సంహరించుకోవాలని, ప్రధానితో జరిగిన విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని ఈ నెల 5న విద్యుత్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని సీపీఐ, సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు కె.మద్దిలేటి శెట్టి, బి.వీరశేఖర్‌లు డిమాండ్ చేశారు. వామపక్ష పార్టీల రాష్ట్ర సమితి పిలుపు మేరకు మండల సీపీఐ కార్యాలయం నందు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో విద్యుత్తు సర్దుబాటు చార్జీల పేరుతో రూ.15,485 కోట్ల భారం ప్రజలపై మోపిందన్నారు. అంతేగాక గృహాలకు స్మార్ట్ మీటర్లు బిగించేందుకు కుట్ర పూరితంగా వ్యవహరిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాట్లు ఉపసంహరించుకోవాలన్నారు. ఈ నెల 5న రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలకు పిలుపు నివ్వడం జరిగింది. ప్రజలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్య క్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఎం.నరసా రావు, సీపీఐ, సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శులు వి.రాజశేఖర్, ఎం.అశోక్, వ్యకాస మండల నాయ కులు ఎస్.ఎం.యూసుఫ్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎం.రామాంజి, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కె.భాస్కర్, ప్రజాసంఘాల నాయకులు అబ్బాస్, మద్దిలేటి, కోదండ, వెంకటేష్ పాల్గొన్నారు.

రేపు నగరపాలక సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో సమావేశం జరుగుతుందని, 19 అంశాలపై పాలకవర్గం చర్చించి నిర్ణయాలు తీసుకుంటుందన్నారు.

ఆర్టీసీలో అవుట్‌సోర్సింగ్ డ్రైవర్‌లు కావలెను

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : కర్నూలు ఆర్టీసీ-2 డిపోలో అవుట్‌సోర్సింగ్‌లో పనిచేయుటకు డ్రైవర్‌లు కావాలని కర్నూలు 2 డిపో మేనేజర్ కె.ఎల్.కె శర్మ శుక్ర వారం ఓ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు హెవీ డ్రైవింగ్ లైసెన్స కలిగి ఉండాలని, కనీసం 18 నెలల డ్రైవింగ్ అనుభవం ఉండాలని, డ్యూటీ డ్రైవర్‌కు రోజుకు రూ.800, బస్సు డ్రైవర్‌కు రూ.600 చెల్లించ బడుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన వారు కర్నూలు-2 డిపో మేనేజర్ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

గ్రామ సమస్యలు పరిష్కరిస్తాం

విశాలాంధ్ర-హొళగుంద: గ్రామ సమస్యలను పరిష్కరిస్తామని గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ అన్నారు. బీసీ కాలనీలో పూర్తిగా దెబ్బతిన్న డ్రైనేజీలుమరమ్మ చేసి, మురికి నీరు నిల్వ ఉండకుండ చేస్తామని, ప్రభుత్వ ఆస్తులను, పంచాయతీ ఆస్తులను ప్రజలు కాపాడుకోవాలని, పంచాయతీ ఆస్తులకు రక్షణ లేకపోతే ఎవరు కాపాడుతారని ఆవేదన చెందారు. ప్రజలు డ్రైనేజీలో చెత్తను వేయకుండా పంచాయతీ చెత్త బండి ఇంటింటికి వచ్చి చెత్తను సేకరిస్తుందని, చెత్తను పంచాయతీ చెత్త బండిలో వేసి గ్రామ సుందరీ కరణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ రంగమ్మ ఆదేశాలతో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకును వాటర్ బండ్ల రమేష్, గోపాల, ఎల్లప్ప, అరుణ్ కుమార్ పరిశుభ్రం చేసి బీజింగ్ పౌడర్ చల్లారని అన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలకు శుద్ధికరించిన నీటిని సరఫరా చేస్తామన్నారు. ప్రజలు కలుషిత నీటిని తాగి రోగాల బారిన పడకుండా వేడి నీటిని చల్లార్చి తాగితే ఆరోగ్యంగా ఉంటారని స్పష్టం చేశారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : ఈ నెల 9,10,11 కర్నూలు జిల్లాలో జరిగే సీపీఐ 24వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి వీరేష్, సహాయ కార్యదర్శి చంద్ర పిలుపునిచ్చారు. శుక్రవారం మండల సీపీఐ కార్యాలయం నందు సీపీఐ ఆధ్వర్యంలో గోడపత్రికలను విడుదల చేశారు. నాయకులు జయరాం, రంగన్న, లక్ష్మన్న, ఎర్రన్న, మునిస్వామి, సుభాన్, చాంద్ బాష, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఏమయ్యా బాబు..

ఊరు ఇంత గబ్బుగా పెట్టుకున్నావ్.. ఏంటి?

పంచాయతీకి నిధులు రావడం లేదా

జెడ్పీ సీఈవో జి.నాసర రెడ్డి ప్రశ్నలు

విశాలాంధ్ర-హొళగుంద: వేదావతి నది పక్కనే ఉన్న మార్లమడకి గ్రామాన్ని శుక్రవారం జిల్లా పరిషత్ సీఈఓ జి.నాసర రెడ్డి తనిఖీ చేశారు. గ్రామంలో క్లాప్ మిత్రులు, షెడ్డు మిత్రులు పొడి చెత్త, తడి చెత్తను ఇంటింటికి వచ్చి సేకరిస్తున్నారా, లేదా అంటూ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీలను శుభ్రపరుస్తున్నారా ఐవీఆర్ఎస్‌లో గ్రామం సున్న శాతం శాతసాధించిందన్నారు. గ్రామంలో పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలతో తిరిగారు. డ్రైనేజీలో పెరిగిన చెత్తను చూసి గ్రామ కార్యదర్శి రాజకుమార్‌పై మండిపడ్డారు. ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ శుభ్రపరిచిన తేదీలు ఎందుకు రాయలేదంటూ ప్రశ్నించారు. ఎస్‌డబ్ల్యూసీ షెడ్డును పరిశీలించి, వానపాములను పెంచి, పంచాయతీకి ఆదాయం చేసుకోవాలని ఆదేశించారు. పంచాయతీ నిధుల ద్వారా మొట్ట మొదటిగా క్లాప్, షెడ్ మిత్రులకు జీతాలు చెల్లించాలని 8 నెలల నుండి మిత్రులకు జీతాలు చెల్లించకపోతే ఎలా అని అధికారులను నిలదీశారు. క్లాప్, షెడ్డు మిత్రులకు జీతాలు చెల్లించిన తర్వాత మంచినీరు, విద్యుత్ దీపాలు, డ్రైనేజ్ పూడికతీత పనులు ,ఇతర అభివృద్ధి పనులను చేసుకోవాలని కోరారు. యువకుడివై ఇలా ఉంటే ఎలా అని గ్రామ అభివృద్ధికి కష్ట పడకపోతే ఎలా అని అన్నారు. ఐవీఆర్ఎస్‌లో సున్న శాతం వచ్చిందంటే అకారులు విఫలమైనట్లేనని, తాను కలెక్టర్ ఆదేశాలతో ఇక్కడికి వచ్చానని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు పనితీరు మార్చుకోకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఐవీఆర్ఎస్ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని, ఇంటింటికి చెత్త సేకరణ తప్పనిసరిగా చేసి గ్రామంలో పారిశుద్ధ్యం లోపించకుండా చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాల శిథిలావస్థలో ఉందని, విద్యార్థులకు శిథిల భవనంలో పాఠాలు ఎలా బోధిస్తున్నారని, వెంటనే పాఠశాలని మార్చివేసి విద్యార్థులకు అనువైన చోట విద్యార్థులను చేయాలని హెడ్మాస్టర్ పరమేష్‌ను ఆదేశించారు. పాఠశాల భవనాలు నిర్మించాలంటే డీఈఓ దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సీఈవో భోజనాన్ని తిని సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సక్రమంగా అందుతుందా, లేదా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని లేకపోతే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సీఈఓ వెంట ఈఓఆర్‌డీ పీఎంఎం చక్రవర్తి, కార్యదర్శి రాజ్ కుమార్, గ్రామ పెద్దలు రమేష్, నల్లారెడ్డి, ఆచారి, భాస్కర్, శెట్టి, తదితరులు పాల్గొన్నారు. ఏమయ్యా బాబు ఊరు ఇంత గబ్బుగా పెట్టుకున్నావ్, ఏంటి అంటూ సీఈఓ నాసరారెడ్డి అధికారులను ప్రశ్నల వర్షం కురిపించడంతో ప్రజలు చూస్తుండిపోయారు.

అంగన్‌వాడీ వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-పత్తికొండ: అంగన్వాడి వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎన్.కృష్ణయ్య, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకురాలు కాంతమ్మ, సీఐటీయూ మండల కార్యదర్శి గోపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం అంగన్వాడి వర్కర్స్ ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో సీడీపీవోకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లకు ఇచ్చిన మొబైల్ ఫోన్లు, పోషణ ట్రాకర్, బాల సంజీవని యాప్ అమలుకు నోచుకోవడం లేదని, డేటా సిగ్నల్స్ కూడా రావడం లేదన్నారు. సెంటర్ నిర్వహణకు ట్యాబ్‌లు మంజూరు చేసి, 5జీ నెట్వర్క్ సేవలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు నెట్టికంటయ్య, రంగన్న, అంగన్వాడీలు పద్మజ, రాఘవేంద్రమ్మ, సుగుణమ్మ, చిట్టెమ్మ, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సక్రమంగా మంచి నీరు అందిస్తాం

విశాలాంధ్ర-హొళగుంద: హొళగుంద ప్రజలకు సక్రమంగా మంచినీరు అందిస్తామని గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ అన్నారు. ఫిల్టర్ బెడ్ నుండి ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు వరకు కొత్త మంచినీటి పైప్‌లైన్ పనులను శుక్రవారం సర్పంచ్ చెలువాది రంగమ్మ, గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ మాట్లాడుతూ పంచాయతీ పాలకవర్గం సభ్యులు, ఎంపీడీవో, ఈవోఆర్‌డీల సహకారంతో మంచినీటి పైప్‌లైన్ ఏర్పాటు చేశామని తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 02, ఆగస్టు 2025

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులుగా

షేక్ ఖతీఫ్ అబ్దుల్ మజీద్ అరిఫ్

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ ఉపాధ్యక్షులుగా చాగలమర్రికి చెందిన మౌలానా షేక్ ఖతీఫ్ అబ్దుల్ మజీద్ ఆరిఫ్ ను కాంగ్రెస్ అధిష్టానం నియ మించింది. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆళ్లగడ్డ సమన్వయకర్త బరగోడ్ల హుస్సేన్ బాష అధ్యక్షతన నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు, ఏఐసీసీ మెంబర్, కర్నూల్ జిల్లా ఇంచార్జ్ జెంగిటి లక్ష్మినరసింహ యాదవ్ చేతుల మీదగా రాష్ట్ర మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ గా షేక్ ఖతీబ్ అబ్దుల్ మజీద్ ఆరిఫ్ కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా షేక్ ఖతీఫ్ అబ్దుల్ మజీద్ ఆరిఫ్ తనకు ఈ పదవి రావడానికి ఎంతో కృషి చేసిన నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు లక్ష్మినరసింహ యాదవ్‌కి పూలమాల, షాలు వాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైస్ షర్మిలారెడ్డికి, రాష్ట్ర మైనారిటీ చైర్మన్ శాలి దాదాగాంధీకి, పిసిసి సభ్యులకు ప్రత్యేక ధన్య వాదములు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా దుతూ 2029 లో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి రావడం ముఖ్యంగా రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమన్నారు. కూటమి ప్రభు త్వంనకు చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర ప్రజలకు సూపర్ 6 హామీలను అమలు చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సెక్రటరీ శంసుల్ హక్, నంద్యాల పార్ల మెంట్ జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ బాషా, నంద్యాల పార్లమెంట్ జిల్లా అధికార ప్రతినిధి సంజీవ కుమార్, చాగలమర్రి మండల అధ్యక్షులు గౌస్, కాంగ్రెస్ మహిళా నాయకురాలు రజియ, జిలాన్ భాషా, రజాక్, షాషావలి, షరీఫ్, రంసుద్దీన్, జాకీర్, నిజాం తదితరులు పాల్గొన్నారు.

పారా సైక్లింగ్‌లో అంతర్జాతీయ పతకాలు సాధించిన

నంద్యాల దివ్యాంగ క్రీడాకారుడు ఆర్షద్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : థాయిలాండ్‌లో చియాంగ్‌మయి నగరంలో జూలై నెలలో యూనియన్ సైక్లింగ్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో థాయిలాండ్ పారా సైక్లింగ్ అసోసియేషన్ నిర్వహణలో జరిగిన రెండో లానా పారా సైక్లింగ్ కప్ ఛాంపియన్ షిప్ లో ఆదిత్య మెహతా ఫౌండేషన్ తరపున పాల్గొన్న నంద్యాల దివ్యాంగ ప్యారా సైక్లింగ్ క్రీడాకారుడు వివిధ కేటగిరీలలో ట్రాక్, రోడ్డు సైక్లింగ్ పోటీలలో 12 బంగారు పతకాలు సాధించాడు. అర్షద్ ఈ విజయాలతో ప్రపంచ పారా సైక్లింగ్ ర్యాంకింగ్‌లో ప్రథమ స్థానానికి చేరుకున్నాడు. ఈ సందర్భంగా జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ నిర్వహణలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ క్యాంప్ ఆఫీసులో జరిగిన అభినందన కార్యక్రమంలో మంత్రి ఫరూక్ అర్షద్ ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ అర్షద్ చిన్నతనంలో ప్రమా దంలో కాలు కోల్పోయినప్పటికీ క్రీడల పట్ల మక్కువతో వివిధ క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం నంద్యాలకు, రాష్ట్రానికి గర్వకారణమన్నారు. అర్షద్ సాధించిన విజయాలు దివ్యాంగులకు స్ఫూర్తి దాయకమన్నారు. చిన్నప్పటి నుండి అర్షద్‌ను డాక్టర్ రవి కృష్ణ ప్రోత్స హించాడని అభినందించారు. రాష్ట్ర నూతన క్రీడా విధానంలో అంతర్జాతీయ పతకాలు సాధించిన క్రీడాకారులు, దివ్యాంగ క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించబడ్డాయని, అర్షద్ ను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దగ్గరికి తీసుకువెళ్లి మంచి ఉద్యోగం రావడానికి సహకరిస్తానన్నారు. డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ అర్షద్ పారా సైక్లింగ్ లోనే కాకుండా, పర్వతారోహణలో మౌంట్ భగీరథి అధిరోహించాడని, స్విమ్మింగ్, బాడీ బిల్డింగ్, వీల్ చైర్ ఫెన్సింగ్, ఆర్చరీ వంటి క్రీడలలో కూడా రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు సాధించి ఆత్మవిశ్వాసానికి ప్రత్యేకంగా నిలిచాడని అన్నారు. అర్షద్ మాట్లాడుతూ ఈనెల బెల్జియంలో జరగనున్న ప్రపంచ రోడ్డు సైక్లింగ్ ఛాంపియన్ షిప్ లో పాల్గొనడానికి వెళ్తున్నానని తెలిపాడు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల అధ్యక్షుడు ఖలీల్ మనియార్, తెలుగుదేశం పార్టీ నాయకుడు జిలాని, అర్షద్ తండ్రి ఇస్మాయిల్ పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు అహర్నిశలు కృషి

విశాలాంధ్ర - గూడూరు: రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. శుక్రవారం గూడూరు పట్టణంలో ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పర్యటించి వితంతువులకు కొత్తగా మంజూరైన పింఛన్లను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భర్త మృతి చెందిన 15 రోజులకే పింఛన్ మంజూరు అయ్యేవిధంగా చర్యలు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణ మాజీ వైస్ చైర్మన్, టిడిపి పట్టణ కన్వీనర్ కే రామాంజనేయులు, నగర పంచాయతీ మేనేజర్ విజయలక్ష్మి, ఇన్చార్జి ఎంపీడీవో మధులత, సింగల్ విండో అధ్యక్షుడు బోజుగు దానమన్న, కౌన్సిలర్లు రేమట సురేష్, శేషావలి, బుడ్డంగిల్, సింగిల్ విండో డైరెక్టర్ రేమట వెంక టేశ్వర్లు, టిడిపి నేతలు బి.సృజన, పాలు ముస్లిం మైనార్టీ నాయకులు సులేమాన్, చాంద్ బాషా,కురువ హనుమంతు తదితరులు ఉన్నారు.

శీ ఉమామహేశ్వర స్వామి సన్నిధిలో బీసీ ఇందిరా రెడ్డి

విశాలాంధ్ర - బనగానపల్లె: మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం యాగంటి ఉమామహేశ్వర స్వామిని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి శుక్రవారం నాడు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం చేరుకోగానే ఆలయ ఈవో పాండురంగారెడ్డి, ఆలయ అభివృద్ధి చైర్మన్ బండి మహేశ్వర్ రెడ్డి ఆలయ పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం బిసి ఇందిరా రెడ్డికి ఆలయ పండితులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాతపాడు సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి,శంకేశ్వర రెడ్డి, నారాయణరెడ్డి రామశేఖర్, భరతుడు, మల్లేష్ రెడ్డి, అర్చకులు, ఆలయ సిబ్బంది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ లబ్ధిదారులకు అండగా ప్రభుత్వం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: ఎన్టీఆర్ భరోసా పింఛన్ లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం ఆర్థిక చేయూతను అందిస్తూ వారి అభివృద్ధికి బాటలు వేస్తున్నదని గోరుమానుపల్లి ఎంపీటీసీ పులి ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం గోరుమానుపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు సారథ్యంలో రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సహకారంతో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమ అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు.

ఫుట్ బ్రిడ్జ్ మరమ్మతు పూర్తి..

విశాలాంధ్ర- హొళగుంద: హొళగుంద వద్ద ప్రవహించే ఎల్లెల్సీ దిగువ కాలువ 184 కిలోమీటర్ల వద్ద విరిగిపోయిన ఫుట్ బ్రిడ్జ్ మరమ్మతు పనులను శుక్రవారం తుంగభద్ర బోర్డు ఈ ఈ నారాయణ నాయక్ ఆదేశాల మేరకు శుక్రవారం ఎస్‌డీవో హసన్ బాష చేపట్టారు. ఫుట్ బ్రిడ్జ్ విరిగిపోవడం వల్ల కొందరు ద్విచక్ర వాహనం పాటు కాలువలో పడిపోయిన సంఘటనలు జరిగాయి. ప్రజలు కాల్వలో పడిపోయిన యువకులను, ద్విచక్ర వాహనాన్ని బయటకు తీయడంతో ఎలాంటి ప్రాణాపాయం జరగలేదు. ఫుట్ బ్రిడ్జ్ మర మ్మత్తు చేయాలంటూ విశాలాంధ్ర పత్రికల్లో ప్రమాదమని తెలిసిన తప్పని ప్రయాణం ప్రచురించిన వార్తకు స్పందించిన అధికారులు మరమ్మత్తు పనులు చేపట్టారు. వెల్డర్ మెకానిక్ ఫుట్ బ్రిడ్జ్ ఆంగ్లేయర్లు జోడించి, వెల్డింగ్ చేశారు. దీంతో ప్రజల రాకపోకలు యధావిధిగా కొనసాగాయి. ఫుట్ బ్రిడ్జ్ మరమ్మత్తు చేయడం వల్ల రైతులకు, ప్రజలకు, అధికారులకు నడవడానికి ఎంతో అనుకూలమైంది. ఫుట్ బ్రిడ్జ్ మరమ్మతు చేసిన అధికారులకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

కోయిలకొండలో వితంతు పింఛన్‌లు పంపిణీ

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: మండల పరిధిలోని కోయిలకొండలో వితంతు పింఛన్‌లు పంపిణీ చేసినట్లు సర్పంచ్ లక్ష్మీఈశ్వరయ్యర గౌడ్ అన్నారు. శుక్రవారం కోయిలకొండ గ్రామంలో నూతనంగా వచ్చిన వితంతు పింఛన్‌లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పింఛన్‌లపై ప్రత్యేక దృష్టి పెట్టి ఎన్నికలు ఇచ్చిన హామీని అమలు చేశారని ఆయన తెలిపారు. మండలంలో మొత్తం 80పైగా నూతన పింఛన్లు రాగా కోయిల కొండకు 8 కొత్తగా పెన్షన్లు వచ్చాయన్నారు. రాష్ట్ర వృద్ధి దేంగా చంద్రబాబు నాయుడు పాలన చేస్తున్నాడని ఆయన తెలిపారు. ముఖ్య మంత్రి చంద్రబాబు యువతకు ఉపాధి కల్పించేందుకు సింగపూర్ నుంచి కంపెనీలను తీసుకొస్తున్నాడన్నారు. ఏపీ రాజధాని అమరావతిని అభివృద్ధి చేయడంలో నియమగ్నమైనారన్నారు. టీడీపీ కార్యకర్తలు చంద్రశేఖర్ గౌడ్, సొసైటీ డైరెక్టర్ హరిశంకర్, సుదర్శనం, రామకృష్ణ గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

శిశువు పుట్టిన గంటకే ముర్రు పాలు పట్టాలి

విశాలాంధ్ర - రుద్రవరం: శిశువు పుట్టిన గంటకే బిడ్డకు ముర్రు పాలు తప్పనిసరిగా తాగించాలని వైద్యాధికారి బాబు అన్నారు. శుక్రవారం నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో గర్భవతులకు, బాలింతలకు తల్లిపాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారి బాబు మాట్లాడుతూ శిశువు పుట్టిన గంటలో తల్లి నుండి వచ్చే ముర్రుపాలను శిశువుకు తాపితే వ్యాధి నిరోధక శక్తి శిశువులో పెరుగుతుందన్నారు. ముర్రుపాలు శిశువుకు సంజీవని లాంటిదన్నారు. తల్లి తన బిడ్డకు పాలు ఇచ్చుటవలన రొమ్ము క్యాన్సర్ రాకుండా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఓ నాగప్రసాద్, ఎంఎల్‌హెచ్‌పీ నిరీక్షణ ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం అక్రమ, వ్యాపారాలను అరికట్టాలి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: పేదలకు ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యన్ని అక్రమంగా రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం కర్నూలు నగరానికి విచ్చేసిన పౌర సరఫరాల శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ మహేష్ నాయుడు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాగిరి చంద్రప్ప, అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర మాట్లాడుతు పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యన్ని కొంతమంది వ్యాపారస్థులు గోడౌన్లలో నిల్వ చేసుకొని ప్రజా ప్రతినిధుల అండ దండలతో అక్రమంగా రవాణా చేస్తున్నారు. రేషన్ బియ్యం అక్రమంగా తరలిపోతున్న కూడా పోలీసులు, రెవిన్యూ, విజిలెన్స్ అధికారులు చూసి చూడనట్లు వదిలేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు రేషన్ బియ్యం మాఫియాను అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రాజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అండ ఎన్టీఆర్ భరోసా

విశాలాంధ్ర - చిప్పగిరి: ఎన్టీఆర్ భరోసాతోనే రాష్ట్ర మహిళలకు అండగా ఉంటుందని, వితంతువులకు తక్షణే నూతన పింఛన్లను పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఆలూరు తాలూకా టీడీపీ సీనియర్ నాయకులు వన్నాల ఆంజనేయులు అన్నారు. శుక్రవారం నూతన వితంతు మహిళల పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా వితంతు మహిళలకు అండగా ఉండాలనే ఉద్దేశంతో నూతన వితంతు మహిళల పింఛన్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.

నేటి నుండి పార్లపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు రూరల్ : మండల పరిధిలోని పార్లపల్లె గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమములు జరుగునని గ్రామ పెద్దలు, శ్రీ వాల్మీకి సంఘ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 3 శనివారము రోజు దేవతల ఆహ్వానము, జలాధివాసము, ధాన్యాధి వాసము, శయ్యాధివాసములు, హెూమములు తదితర పూజా కార్య క్రమాలు. జూలై 3 ఆదివారం రోజు ఉదయం ప్రాత:కాలపూజ, ప్రతిష్టా హెూమము, ఉదయం గం౹౹ 11:58 నిమిషాలకు తులా లగ్నమందు మంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, కళాన్యాసము, ప్రాణప్రతిష్ట కక్షాజ్వాల కూష్మాండబలి, పూర్ణాహుతి కార్యక్రమాలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుగుతాయని తెలిపారు. కావున పై కార్యక్రమములలో భక్తులు విరివిగా పాల్గొని ధన, ధాన్య, వస్తు రూపేణా సహాయ సహకారములు అందించి శ్రీశ్రీశ్రీ వాల్మీకి మహర్షి, రాముల వారి అనుగ్రహమునకు పాత్రులుకాగలరని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రతిష్టామహెూత్సవ కార్యక్రమం నకు ఆహ్వానితులేనని, వచ్చిన భక్తులకు గ్రామంలోని శ్రీ పెద్దమ్మ అవ్వగుడి దగ్గర అన్నధాన కార్యక్రమము జరుగునని గ్రామ పెద్దలు శ్రీ వాల్మీకి సంఘము, భక్తబృందము తెలిపారు.

కొత్తగా పింఛన్‌లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - సి.బెళగల్ : మండలంలో కొత్తగా మంజూరైన పింఛన్లను కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పంపిణీ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో మండల నాయకులతో కలిసి కొత్తగా మంజూరైన పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోడుమూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ 1,09,155 మందికి కొత్తగా వితంతు పింఛన్‌లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మండలం నాయకులు ఎంపీటీసీ వీరన్న గౌడ్, సింగిల్ విండో చైర్మన్ చిన్న తిమ్మప్ప, మండల కన్వీనర్ చంద్రశేఖర్, ధనుంజయ, బాలాజీ వెంకటేష్, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు మండల అధికారులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డ హక్కు

విశాలాంధ్ర - చాగలమర్రి : తల్లిపాలు బిడ్డ హక్కు, బిడ్డ జీవితానికి కవచం లాంటిదని ఆళ్లగడ్డ ప్రాజెక్ట్ ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల అన్నారు. శుక్రవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సుశీల మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఆగస్టు 1 నుంచి 7 వరకు జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా తల్లులకు అవగాహన కల్పించారు.

అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్‌ను విజయవంతంగా నిర్వహించాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : నేడు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లపై నియోజక వర్గ స్పెషల్ ఆఫీసర్లు, మండల స్పెషల్ ఆఫీసర్లు, తహశీలార్ లతో, వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని నియోజక వర్గాల్లో, రైతు సేవా కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని, అందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రధాన మంత్రి వారణాసిలో ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పాల్గొంటారన్నారు. ముఖ్యమంత్రి ప్రకాశం జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారన్నారు. ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి కార్యక్రమాలను ప్రతి రైతు సేవా కేంద్రంలో లైవ్ స్ట్రీమింగ్ చేసేందుకు టీవీలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏఎంసీ, ప్యాక్స్, కేవీకేల్లోనూ ఈ కార్యక్రమం జరిగేలా చూడాలన్నారు. మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులను అందరిని ఆహ్వానించి కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను అందరికి పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశాల్లో రైతులను వ్యవసాయ పరమైన అంశాల్లో చైతన్యపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని, అన్నదాత సుఖీభవ కింద ఎంత జమ అవుతుంది, ఒకవేళ ఎవరికైనా రాకపోతే వారికి ఎందుకు రాలేదనే వివరాలను వివరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారులు, తహసీల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.

జగన్ అంటే ప్రభుత్వానికి భయం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అంటే ప్రభుత్వానికి భయం అని రాష్ట్ర వైసీపీ కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి ఉన్నారు. శుక్రవారం పట్టణంలోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నెల్లూరు పర్యటనకు వచ్చిన వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసేందుకు వెళ్లిన నాయకులు, కార్యకర్తలపై పోలీసులు వ్యవహరించిన తీరు విచారకరమన్నారు. జగన్ అంటే టిడిపి గుండెల్లో భయం పుడుతుందని ఆయనకు భయపడే పోలీసులనే కాక చెన్నై, హైదరాబాద్‌కు చెందిన ప్రైవేటు బౌన్సర్లను జగన్ పర్యటనలో వినియోగించుకోవడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వ పాలన చూసి విసిగిపోయిన ప్రజలు వైయస్ జగన్ కు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. గత ఎన్నికల్లో టిడిపికి ఓటేసిన ప్రతి ఒక్కరు ఇప్పుడు జగన్‌కు మద్దతు పలుకు తున్నారన్నారు. జగన్ పర్యటనకు ప్రజలు వెళ్లకుండా రోడ్డు తవ్వడమేంటి ప్రతి వీధిలో కంచే వేసిన ప్రజలను ఆపగలిగారా అని ప్రశ్నించారు. లోకేష్ రెడ్ బుక్ పిచ్చి పరాకాష్టకు చేరుకుందన్నారు. ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఎర్రగుడిదిన్నె వద్ద బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ చేసిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంగుల సొంత ఊరిలోనే బ్రిడ్జి పనులకు భూమి పూజ చేశామని చెప్పారు. ఎమ్మెల్యేకు ప్రతి గ్రామము సొంత ఊరు లాంటిదని ఓటు వేసినా వేయకపోయినా ప్రతి గ్రామానికి సేవ చేయాల్సిందేనని హితవు పలికారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తాను బిజెపిలో ఉన్నానని నా సొంత ఊరికే రూ.8 కోట్లతో రహదారులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వం కులం, మతం, ప్రాంతం చూడకుండా అభివృద్ధి చేసిందనడానికి ఇదొక నిదర్శనం అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందరికీ అందజేసే బాధ్యత ఎమ్మెల్యేపై ఉందని, విడదీసే రాజకీయాలు మాట్లాడవద్దని ఎమ్మెల్యేకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు అంబటి మహేశ్వర్ రెడ్డి, సర్వాయి పల్లె రాజా, నాగేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ ద్వారా పారిశ్రామిక ప్రగతికి ప్రభుత్వం కృషి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ ద్వారా పారిశ్రామిక ప్రగతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. ఓర్వకల్ ఇండస్ట్రియల్ హబ్‌లో పలు పరిశ్రమలు త్వరలో ఉత్పత్తిని ప్రారంభించనున్నాయని, మరి కొన్ని పరిశ్రమలు త్వరలో రానున్నాయని కలెక్టర్ తెలిపారు. జైరాజ్ ఇస్పాత్ లిమిటెడ్ కంపెనీ 413 ఎకరాల్లో రూ.2,938 కోట్లు పెట్టుబడితో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ 1,030 మంది ఉపాధి కల్పించే దిశగా త్వరలో ప్రారంభం కానుందన్నారు. రూ. 285 కోట్లు పెట్టుబడితో 850 మంది ఉపాధి కల్పించే దిశగా సిగాచీ ఇండస్ట్రీస్ 25 ఎకరాల్లో ఏర్పాటు అవుతోందన్నారు. ప్యూర్ ఎనర్జీ ద్వారా 105 ఎకరాల్లో ఎలక్ట్రిక్ వెహికల్స్ తయారు చేసేందుకు రూ.1,286 కోట్లు పెట్టుబడితో 1,200 మందికి ఉపాధి కల్పించే దిశగా పురోగతిలో ఉందన్నారు. రిల యన్స్ కన్స్యూమర్ ప్రాడక్ట్ లిమిటెడ్ ఏర్పాటు కోసం 80 ఎకరాలు కేటాయించగా రూ.1,622 కోట్ల పెట్టుబడితో 1200 మందికి ఉపాధి కల్పించే దిశగా అడుగులు పడుతున్నాయని కలెక్టర్ అన్నారు. మరి కొన్ని పరిశ్రమలు రానున్నాయని కలెక్టర్ తెలిపారు. 300 ఎకరాలలో రూ.7 వేల కోట్లు పెట్టుబడితో డ్రోన్ కార్పొరేషన్ ఏర్పాటు కానుందని, దీని ద్వారా వెయ్యి మందికి ఉపాధి లభించ నుందన్నారు. సోలార్ సెల్స్ తయారు చేసేందుకు అగస్త్య సోలార్ కంపెనీ ఆధ్వర్యంలో 111.66 ఎకరాలలో రూ.7 వేల కోట్లు పెట్టుబడితో వెయ్యి మందికి ఉపాధి కల్పించేందుకు ఏర్పాటు అవుతోందన్నారు. ఈ-మొబిలిటీ ఆధ్వర్యంలో 245.66 ఎకరాలలో బ్యాటరీల తయారీకి రూ.వెయ్యి కోట్లు పెట్టుబడితో 1,000 మందికి ఉపాధి కల్పించే లక్ష్యంతో ఏర్పాటు కానుందన్నారు. సెన్సోరెమ్ ఫోటోనిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 25 ఎకరాలలో చిత్ర ఇమేజ్ ఇన్‌ఫ్రా-రెడ్ మాడ్యూల్స్ తయారీకి రూ. 1,057.92 కోట్లు పెట్టుబడితో ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిందన్నారు. దీని ద్వారా 622 మందికి ఉపాధి కల్పించనుందన్నారు. 100 ఎకరాలలో రూ.1,500 కోట్లు పెట్టుబడితో సింథటిక్ ఆర్గానిక్ కెమికల్స్ తయారు చేసేందుకు సిగాచి ఇండస్ట్రీస్ ముందుకు వచ్చిందని, 980 మందికి ఉపాధి కల్పించే లక్ష్యంతో ఈ పరిశ్రమ ఏర్పాటు కానుందని కలెక్టర్ వివరించారు. ఈ పరిశ్రమల ఏర్పాటు వల్ల జిల్లాలో పారిశ్రామిక రంగం మరింత పటిష్టం కానుందని కలెక్టర్ అన్నారు.

సంతూర్ రాయల్ సాండిల్ విడుదల

విశాలాంధ్ర - కర్నూలు: సంతూర్ రాయల్ సాండిల్ అనేది విప్రో వినియోగదారుల సంరక్షణ, కాంతి అనేది ఒక ప్రీమియం సంతూర్ పోర్ట్‌పోలియో కిందకి వస్తుంది. అది కొత్త ట్రిపుల్ సాండిల్ ప్యాక్‌ను పరిచయం చేస్తూ దాని చర్మ సంరక్షణ రేంజిని విస్తరించింది. సినీ నటి మీనాక్షి చౌదరీ టీవీ కమర్షియల్ ద్వారా దీన్ని లాంచ్ చేశారు. ఈ కొత్త ఆఫర్ మూడు ఉత్పత్తులు అయిన సోప్, సాండిల్ వుడ్ ఫేస్ ప్యాక్, సాన్డిల్ ఫేస్ క్రీమ్‌లతో మనల్ని దగ్గరకు చేరుస్తుంది. మూడు దశల చర్మ సంరక్షణలో భాగంగా మెరుగైన పనితీరుని అందిస్తూ చర్మ సౌందర్యాన్ని పెంచుతూ నల్ల మచ్చలను తగ్గిస్తుంది. ఎంఎస్ పరిశోధన క్లినిక్ నిర్వహించిన క్లినికల్ అధ్యయనం ప్రకారం ఒక వారం రోజుల వాడుక తరువాత మెరుగైన మురుగుదలని చూసామని రెజిమెన్ వివరించారు. టాన్ తగ్గడం మాత్రమే కాకుండా నాల్గవ వారంలో నల్ల మచ్చలు కుడా తగ్గి మంచి కాంతిని గమనించారు. ఈ ఫార్ములాని డెర్మటాలజీ ప్రకారం టెస్ట్ చేశారు. ఇది అన్ని రకాల చర్మాల వారికి సరిపోతుందని లైతెనింగ్ మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ ప్రసన్న రాయ్ అన్నారు.

ఎట్టకేలకు కానిస్టేబుల్ జాబ్స్ భర్తీ

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : రాష్ట్రంలో ఎట్టకేలకు కానిస్టేబుల్ జాబ్స్ భర్తీ ఇందులో నంద్యాల జిల్లా ఆత్మకూరు మండల 70 మంది యువతీ యువకులు ఫిజికల్ టెస్ట్ పాసుకాగా అందులో రాత పరీక్షలో నలుగురు అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇందులో ఇద్దరు అమ్మాయిలు, ఒకరు కరివేనా గ్రామంకు చెందిన శ్రీలత, ఇంకొకరు దుద్యాల గ్రామానికి చెందిన మలిరెడ్డి ఓబులమ్మ, అబ్బాయిలు ఆత్మకూరు టౌన్ చెందిన రఫిక్, నల్లకాలువ గ్రామానికి చెందిన ధర్మానాయక్, వీరు రాత పరీక్ష పూర్తి చేసుకొని పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ, ఆత్మకూరు డీఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. ఆత్మకూరు టౌన్‌లో 70 మంది అభ్యర్థులు ఫిజికల్ టెస్టుకు సెలెక్ట్ అయినారని తెలుసుకున్న సీఐ రాము ప్రత్యేక చొరవ తీసుకొని ఆత్మకూరు గ్రౌండ్ నందు వారికి 400 మీటర్స్ ట్రాక్, 100 మీటర్ ట్రాక్, లాంగ్ జంప్ తదితర సదుపాయాలు కల్పించి, కానిస్టేబుల్ అభ్యర్థులను ప్రోత్సహిస్తూ ప్రతిరోజు ఆరు గంటలకు గ్రౌండ్కు అటెండ్ అయ్యి ఫిజికల్ టెస్ట్ పూర్తి అయిన తర్వాత రాత పరీక్షకు ఎలా ప్రిపేర్ కావాలని విషయంపై అభ్యర్థులకు అవగాహన కల్పించినందుకు ఎంపికైన అభ్యర్థులు వారి వారి కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి సీఐ రామును శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నారాయణరెడ్డి, వారి సిబ్బంది పాల్గొన్నారు.

పింఛన్ పంపిణీలో బీజేపీ నాయకులు గురురాజ్ దేశాయ్

విశాలాంధ్ర - నందవరం: కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ప్రతి నెల మొదటి తేదీన పింఛన్లు పంపిణీ చేస్తున్నామని బిజెపి మండల నాయకులు దేశాయ్ నెట్వర్క్ అధినేత గురురాజు దేశాయ్ అన్నారు. శుక్రవారం బీజేపీ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ ఆదేశాల మేరకు నందవరం ఎస్సి కాలనీలో ఫించన్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుచు ప్రతి నెల మొదటి తేదీన లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వనికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామన్న గౌడు, తోట పాండు, నారాయణ, కే. శివ, సుభాన్, అబ్దుల్, షబ్బీర్, చాకలి హనుమంతు, చాకలి వీరేశ, తలమారి నాగరాజు, ఆదాము, విక్టర్, సాతర్ల దుబ్బన్న పాల్గొన్నారు.

79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : జిల్లాలో ఈనెల 15వ తేదీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటినుండే ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలంద రిలో దేశభక్తి భావాలు పెంపొందించేలా స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను చేయాలన్నారు. కళాశాల మైదానాన్ని ఆకర్షణీయమైన రీతిలో తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి, ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. జాతీయ పతాక ఆవిష్కరణ, సాయుధ దళాల మార్చ్ ఫాస్ట్, వేదిక, బ్యాక్ డ్రాప్, విఐపి సీటింగ్ తదితర ఏర్పాట్లపై ప్రత్యేక చొరవ చూపాలని ఆర్డీఓ, పోలీసు అధికారులను ఆదేశించారు. దేశభక్తి ఉట్టిపడేలా మూడు కల్చరల్ ప్రోగ్రాములు మాత్రమే ఏర్పాటు చేయాలని డిఇఓను ఆదేశించారు. విద్యార్థులకు నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేకంగా వాటర్ బాటిల్స్ కు స్టాల్ ఏర్పాటు చేయాలన్నారు. ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్లు సమన్వయంతో పట్టణంలో బ్యూటిఫికేషన్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించాలన్నారు. వ్యవసాయం, డిఆర్డిఏ, హౌసింగ్, వైద్యం, డ్వామా, వ్యవసాయ అనుబంధ రంగాలు, సంక్షేమం తదితర అన్ని సంక్షేమ శాఖలు అభివృద్ధి కార్యక్రమాలపై ఏర్పాటు చేసే శకటాల ప్రదర్శనలో అత్యంత జాగ్రత్తలు తీసుకుంటూ ఆకర్షణీయంగా అందరినీ ఆకట్టుకునేలా ఉండాలన్నారు. ఆయా శాఖలు ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు.